

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వవిద్యార్థుల ఆత్మీక సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 1972-1974 మధ్య చదువుకున్న పూర్వవిద్యార్థులు దాదాపు 50 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. పూర్వ విద్యార్థి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి యుఎస్ఎ నుంచి విచ్చేసిన పూర్వపు విద్యార్థిని డాక్టర్ నైనా దంపతులను తోటి పూర్వపు విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రెడ్డి సుబ్రహ్మణ్యం, అనంతకుమారి దంపతులను సత్కరించారు. కార్యక్రమానికి ఛైర్మన్‌గా రెడ్డి సుబ్రహ్మణ్యం వ్యవహరించగా, కోర్ కమిటీ సభ్యులుగా కె.ప్రసాద్ వర్మ, పప్పుల వీరభద్రరావు తదితరులు వ్యవహరించారు.

ఆక్వా నెత్తిన ట్రంప్ సమ్మెట

- కుదేలైన ఆక్వా రంగం
- జిల్లాలో తగ్గిన రొయ్యల ఎగుమతులు
- ఇప్పటికే పతనమైన ధరలు



ప్రజాశక్తి - రాజోలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకం బూచి చూపి ఎగుమతి దారులు, కంపెనీలు రొయ్యల ధరలను అమాంతం తగ్గించడంతో రైతులు లబోదిబో మంటున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని తీర ప్రాంత మండలాల్లో వనామీ రొయ్యల సాగు అధికంగా సాగు అవుతోంది. ప్రస్తుతం మొదటి పంట పూర్తయి, రెండో పంటకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో 85 వేల ఎకరాల్లో సాగు..

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో చేపలు, రొయ్యలు 2.80 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. దీనిలో 80 వేల ఎకరాల్లో రొయ్య పంట సాగులో ఉంది. అధికంగా కోనసీమ జిల్లాలో 45 వేల ఎకరాల వరకు సాగులో ఉండగా, మిగిలిన భాగం కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల్లో ఉంది.

మరో మూడు నెలల్లో పంట చేతికి..

మరో రెండు మూడు నెలల్లో రైతుల వద్ద పంట ఉంటుంది. ఇటువంటి తరుణంలో తాజాగా అమెరికా సుంకాల దెబ్బ ఎంతవరకు ఉంటుందనే ఆవేదన రైతుల్లో వ్యక్తం అవుతోంది. మార్చి నెలలో రోజుకు రూ.10 చొప్పున ధర పడిపోవడంతో రైతులు మానసిక ఆవేదనకు గురయ్యారు. ప్రస్తుతం వంద కౌంట్రూ .240ల వరకు కొంటున్నారు. రైతుల వద్ద పంట చేతికి వచ్చే సమయంలో సుంకాలు అమలు చేస్తే తిరిగి గతంలో మాదిరిగానే వంద కౌంట్ ధర రూ.200లకు పడిపోయే అవకాశం ఉందని అధికారులు ట్రేడ్ వ్యాపారులు అంచనా వేస్తున్నారు. దీంతో రైతులు పెట్టుబడి రాని పరిస్థితి నెలకొందని ఆందోళన చెందుతున్నారు. నెల రోజుల క్రితం వనామీ 100 కౌంట్ ధర రూ.270 ఉండగా ప్రస్తుతం రూ.225కు తగ్గింది. టైగర్ రొయ్య 20 కౌంట్ ధర నెల రోజుల క్రితం రూ.680 ఉండగా ప్రస్తుతం 570కి తగ్గింది. ఈ లెక్కన నెల రోజుల్లో వనామీ ధర రూ.45, టైగర్ ధర రూ.100 తగ్గింది. దీనివల్ల లాభాల సంగతి దేవుడెరుగు పెట్టుబడులు వచ్చే పరిస్థితి కన్పించడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు.

డాలర్ పంట డమాల్...!

డాలర్ పంటగా పేరొందిన ఆక్వా సాగుకు కొన్నాళ్లుగా గడ్డుకాలం ఎదురైంది. పెరుగుతున్న లీజులు, చేయి దాటుతున్న పెట్టుబడులు, దిగజారుతున్న ధరలు, ఆకాశాన్ని అంటుతున్న దాణా, మందుల ధరలు, చుట్టుముడుతున్న వ్యాధులు ఆక్వా రైతులపై మూకుమ్మడి దాడి చేస్తున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల దెబ్బకు ఆక్వా రంగం మరింత పడిపోయింది. ఎగుమతులు నిలిచిపోవటంతో ధరలు రోజురోజుకు పతనమైపోతున్నాయి. చేతికొచ్చిన పంటను నిల్వ చేయలేని స్థితి. తక్కువ ధరకు అమ్ముకుంటే కష్టానికి కనీసం ప్రతిఫలం కూడా రాని పరిస్థితి నెలకొంది. 15 ఏళ్ల కిందట వరకు రొయ్యల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించేవారు. ఎకరా చెరువులో 30-40 వేల మధ్య పిల్లలను వేసేవారు. ఏరియేటర్లకు డీజిల్ ఇంజిన్లు వినియోగించేవారు. మేత ధరలు టన్ను రూ.30-40 వేల మధ్య ఉండేది. లీజులు ఎకరాకు రూ.20-40 వేల మధ్య ఉండేది. వ్యాధుల బాధ తక్కువగా ఉండేది. దీంతో సులభంగా 30-40 కౌంట్‌లు వచ్చేవి. అప్పట్లో 40 కౌంట్ ధరలు రూ.400 వరకు ఉండటంతో రైతులకు లాభాల పంట పండేది. ప్రస్తుతం ఎకరాకు 1.50 లక్షల పిల్లలను వదులుతున్నారు. విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు, బిల్లులు అధికంగా అవుతున్నాయి. టన్ను మేత ధర రూ.80 వేలు అయింది. ఇంక చెరువుల్లో వదిలే రొయ్య పిల్లల సంఖ్య 3 రెట్లకు పెరగడంతో అదే రీతిలో మేత వేయాల్సి వస్తోంది. దీంతో ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. లీజు ఎకరాకు రూ.1.50 లక్షల వరకు చేరింది. ఇంక వ్యాధుల సంగతి అయితే చెప్పనవసరం లేదు.

పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదు..!

ఏప్రిల్ 3న అమెరికా పన్నుల పెంపు ప్రకటనను సాకుగా చూపించి కిలోకు 30 కౌంట్‌కు రూ.460, 40 కౌంట్కు రూ.370, 100 కౌంట్కు రూ.230 ఉన్న ధరలను ప్రాసెసింగ్ ప్లాంట్ల నిర్వాహకులు, ఎక్స్‌పోర్టర్స్, వ్యాపారులు రూ.30 నుంచి రూ.70 వరకు తగ్గించేశారు. రొయ్యల సాగు పెట్టుబడులు ఏడాది కేడాదికి పెరుగుతున్నాయి. విద్యుత్ బిల్లులు రెట్టింపవగా, జీవ రసాయన మందుల ధరలు అయాంతం పెరిగాయి. పెరిగిన వర్కర్స్ జీతాలు దీనికి తోడయ్యాయి. దీంతో ఎకరం రొయ్యల సాగుకు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల ఖర్చువుతోంది. ఈ లెక్కన పెట్టుబడులు రావాలంటే వనామీ 100 కౌంట్ కౌలు రైతు అయితే రూ.250 అమ్మాలి. సొంత రైతు అయితే రూ.225 అమ్మాలి. కానీ ప్రస్తుతం ధరలు అంతకు మించి తగ్గాయి.

ఎకరాకు రూ.లక్షపైనే నష్టం..!

రొయ్యల ఉత్పత్తి బాగా ఉంటే ఎకరానికి 2 టన్నులు దిగుబడి ఉంటుంది. ప్రస్తుతం సగటున ఎకరానికి 1.50 టన్నులకు మించి దిగుబడి రావడం లేదు. ఈ లెక్కన ఉన్న ధరతో ఎకరాకు రూ.3.50 లక్షలకు మించి రాబడి ఉండడం లేదు. దీంతో ఎకరాకు సొంత రైతుకు రూ.లక్షకు తగ్గకుండా, కౌలు రైతు రూ. 1.50 లక్షల నుంచి 2 లక్షల వరకు నష్టపోవాల్సి వస్తోంది. ఎకరం కౌలు చెరువులను బట్టి రూ. 50 వేల నుంచి రూ. 1లక్ష ఉంది. కౌలు రైతులకు వడ్డీలు అదనపు భారంగా మారనున్నాయి.

పరిశ్రమపై ప్రభావం

ఈ సంక్షోభం కేవలం రైతులకే పరిమితం కాలేదు. దీని ప్రభావం మొత్తం సరఫరా గొలుసుపై పడింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 100-150 ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు, ముఖ్యంగా విశాఖ పరిసర ప్రాంతాల్లోని 15 ఫ్యాక్టరీలు ఎగుమతి ఆర్డర్లు లేక ఉత్పత్తిని భారీగా తగ్గించాయి. దీని వల్ల వేలాది మంది కార్మికులు, ముఖ్యంగా మహిళలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.

ట్రంప్ సుంకాల బూచి చూపి..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాల బూచి చూపి ఎగుమతి దారులు, కంపెనీలు రైతులను నిలువునా ముంచుతున్నాయి. వాస్తవానికి 100 కౌంట్ రొయ్య అమెరికాకు వెళ్లదు. కేవలం 20, 30, 40, 50 కౌంట్ రొయ్యలు మాత్రమే ఎగుమతి అవుతున్నాయి. అమెరికాకు రొయ్య ఎగుమతి కాకుండానే ఎగుమతిదారులు, వ్యాపారులు ట్రంప్ సుంకాల పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ధరలు తగ్గించి రొయ్య రైతును దోపిడీ చేస్తున్నారు.

'కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమెరికాతో దౌత్య, వాణిజ్యపరమైన చర్చలు జరిపి, సుంకాలను తగ్గించేలా లేదా పూర్తిగా తొలగించేలా ఒత్తిడి తీసుకురావాలి. నష్టపోయిన రైతులకు తక్షణమే ఆర్థిక ప్యాకేజీ ప్రకటించి ఆదుకోవాలి. విద్యుత్, రొయ్యల మేత వంటి కీలకమైన వాటిపై సబ్సిడీలను పెంచి, సాగు వ్యయాన్ని తగ్గించాలని రైతులు కోరుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే.. రాబోయే సీజన్‌లో రొయ్యల సాగుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పరిశ్రమ భవిష్యత్తును మరింత ప్రమాదంలోకి నెడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నేడు పెన్షనర్ల సమస్యలపై ధర్నా



కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం

అల్ ఇండియా కో-ఆర్డినేషన్ కమిటి అఫ్ ఇపిఎస్ పింఛన్ల సంఘాల సంయుక్త కమిటీ పిలుపు మేరకు అల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 25న సోమవారం రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టరేట్ ల వద్ద ధర్నా కార్యక్ర మం నిర్వహించాలని పిలుపు నిచ్చింది. ఈక్రింది డిమాండ్లు పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్లు, ఇపిఎస్.-95 పింఛనర్లు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు కడలి సత్యనారాయణ కార్యదర్శి గుబ్బల గోపాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం అమలాపురం యుటిఎఫ్ హోమ్ లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇపిఎస్-95 పింఛనర్లకు కనీస పింఛన్ రూ.9వేల డిఎతో కలిపి చెల్లించాలన్నారు. ఇపిఎస్-95 పింఛనర్లు అందరికి హైయ్యర్ పింఛను కోసం హైయ్యర్ ఆప్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఇపి ఎఫ్ఒ తిరస్కరించిన 14.5 లక్షల హైయ్యర్ పెన్షన్ దరఖాస్తులను పున:పరిశీలన చేసి అర్హత గల పింఛనర్లు తిరిగి తమ డిపోజిట్లు ఇపిఎఫ్ఒకి జమ చేసు కొనుటకు అవకాశం ఇప్పించా లని కోరారు. ఇపిఎస్-95 పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇపిఎస్-95 పింఛనర్ల పింఛన్ లెక్కింపును మార్పు చేయాలని ప్రోరేటా పద్ధతి రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పింఛనర్ల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు పెన్షనర్లుకు 8వ పిఆర్‌సి కమి షనర్‌ని నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలని ఎన్‌పిఎస్, యుపిఎస్, సిపిఎస్‌లను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సం స్థల్లో ఖాళీగా వున్న ఉద్యో గాలను భర్తీ చేయాలని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిన నియామకాలు రద్దుచేసి రెగ్యులర్ నియామకాలు చెయ్యాలని దేశంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సీనియర్ సిటిజన్ లకు రైల్వే ప్రయాణాల్లో రాయితీలు పునరుద్ధరణ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రూ.20 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం 4 పెండింగ్ డిఎలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్‌సి కమిషనర్‌ని నియమించి మధ్యంతర భృతిని ప్రకటిం చాలని ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అన్ని రకాల వ్యాధుల కు, అన్ని రకాల కార్పొరేట్ ఆసు పత్రుల్లో ఉచిత వైద్యం చేసేలా చర్యలు చేపట్టాలని పెండింగ్ ఇహెచ్ బిల్లులను వెంటనే మంజూరు చేసి చెల్లించాలన్నారు. కమ్యూటేషన్ రికవరీ కాలపరిమితిని 118 నెలలకు తగ్గించి ఉత్తర్వులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ శాఖలల్లో ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారం కోరకు నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో ఎం.వెంకటేశ్వరరావు, వి.బానోజిరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి సుబ్బరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, యుటిఎఫ్ నాయకులు కె.సురేష్, కె.సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

నేడు, రేపు చించినాడ వంతెనపై రాకపోకల నిలుపుదల

ప్రజాశక్తి - అమలాపురం

దిండి చించినాడ వంతెన 216 జాతీయ రహదారి మరమ్మతు పనులు నిర్దేశిత గడువులో పూర్తికాని దృష్ట్యా మరో రెండు రోజులపాటు వంతెన పై పూర్తిగా రాకపోకలను నిలుపుదల చేయనున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. చించినాడ వంతెన వద్ద మరమ్మతు పనులు బేరింగ్ రీప్లేస్‌మెంట్ పనుల కోసం ట్రాఫిక్ బ్లాక్ నియంత్రణ కొరకు ఈనెల 25, 26వ తేదీలలో వరుసగా రెండు రోజులు ఉదయం 10 నుండి రాత్రి 10 గంటల వరకు పూర్తిగా రాకపోకలు నిలుపుదల సమయం పొడిగించినట్లు కలెక్టర్ తెలిపారు. దిండి-చించినాడ 216 జాతీయ రహదారి వెంబడి పర్యటించే వాహనదారులు ఈ విషయాన్ని గమనించి పూర్తిగా సహకరిస్తూ ఈ రెండు రోజులపాటు ఈ వంతెనపై రాకపోకలు పూర్తిగా నిషేధించినందున ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



ట్రోఫీలు, మెడల్స్ ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

29న పవర్ లిఫ్టింగ్ పోటీలు

ప్రజాశక్తి - అమలాపురం

నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఈనెల 29న ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్ అమలాపురంలో 4వ యునైటెడ్ ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి జిల్లాల పవర్ లిఫ్టింగ్ పోటీలను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి ఛాంపియన్షిప్ ట్రోఫీలను ఒలింపిక్ మెడల్స్‌ను ఆదివారం ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్ నందు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లాడ శరత్‌బాబు ఆవిష్కరించారు. జిల్లా ఒలింపిక్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పప్పుల శ్రీరామ్ చంద్రమూర్తి మాట్లాడుతూ ఈపో టీలను సబ్-జూనియర్, సీనియర్, మాస్టర్స్ (పురుషులు, మహిళలు) విభాగాల్లో 30 క్యాటగిరీల్లో నిర్వహించి, విజేతలకు మెరిట్ సర్టిఫికెట్స్, ఒలింపిక్ మెడల్స్‌ను, ఛాంపియన్షిప్ ట్రోఫీలు, నగదు బహుమతులను అందజేస్తారన్నారు. కార్యక్ర మంలో జిల్లా ఒలింపిక్ అసోసి యేషన్ సెక్రెటరీ డాక్టర్ గోకరకొండ నాగేంద్ర, వైస్ ప్రెసిడెంట్ కల్వకొలను బాబు, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు గారపాటి చంద్రశేఖర్, ఈ పోటీలకు ఛాంపియన్ ట్రోఫీల స్పాన్సర్ అమలాపురం వైస్ ఎంపిపి అడపా వెంకటసుబ్రహ్మణ్యం, అమలాపురం టౌన్ టిడిపి లీడర్ ఆశెట్టి ఆదిబాబు, సాకుర్రు గున్నేపల్లి సర్పంచ్ పెద్దిరెడ్డి రాము, మెంబర్స్ యేరుబండి చంటి, గొల్లగోటి నారాయణ రావు, నార్ని శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వీడని వరద ముంపు



అప్పనపల్లి కాజ్‌వేపై వరద నీరు

ప్రజలకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి - మామిడికుదురు

వరద తగ్గుముఖం పట్టినప్పటికీ తీర గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల్లో కాజ్‌వే లు నాలుగవ రోజైన ఆదివారం కూడా ముంపు నీటిలోనే ఉన్నాయి. పాశర్లపూడి కరకట్ట దిగువన మూడు లంక గ్రామాలకు వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బి రహదారిలో కాజ్ వే వద్ద రెండు అడుగుల మేర వరద నీరు ఆదివారం కూడా కొనసాగుతోంది. వాహనదారులు రెండు అడుగుల లోతు నీటిలో దిగి అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. నాలుగు రోజుల నుంచి అప్పనపల్లి బాడవ రోడ్డు మీదుగా మామిడికుదురు చుట్టూ తిరిగిపాశర్లపూడి వచేందుకు వాహనదారులు అవస్థలు పడ్డారు. వరద తగ్గు ముఖం పట్టినప్పటికి పాశర్లపూడి శివారు శ్రీరామపేట, పెదపట్నం అరుంధతి పేట, అప్పనపల్లి మొల్లేటి వారి మెరక ప్రాంతాలలో మురుగునీరు నిలిచిపోయింది. పెదపట్నంలంక, అప్పనపల్లి గ్రామాల్లో నాలుగు రోజుల నుంచి అరటి తోటలు వరద నీటిలో నానుతుండడంతో రైతులు ఆందోళన చెందు తున్నారు. పశుగ్రాసం పూర్తిగా నీట మునగడంతో పశుగ్రాసం కొరత ఏర్పడి పాడి రైతులు అవస్థలు పడుతున్నారు



పల్లపులంక సమీపంలో దెబ్బతిన్న మిరప, బెండతోటలు

తగ్గిన గోదావరి వరద ఉధృతి

కపిలేశ్వరపురం: గోదావరి వరద ఉధతి క్రమేణా తగ్గుముఖం పట్టింది. దీంతో నది పరివాహక ప్రాంతాలైన కోరుమిల్లి, తాతపూడి, కపిలేశ్వరపురం గ్రామాలతో పాటు లంక గ్రామాలైన కేదార్లంక, వీధి వారిలంక, నారాయణలంక, అద్దంకివారిలంక, పల్లపులంక, గ్రామాల ప్రజలు గోదావరి వరద ఉధతి తగ్గింది. లంక గ్రామాల్లోని అరటి, కంద, బొప్పాయి, కూరగాయ, తదితర పంటలు ముంపు నీటిలో కొనసాగుతూ ఇప్పుడిప్పుడే వరద నీటి నుంచి బయటపడుతున్నాయి. వరదల కారణంగా చేతికొచ్చిన పంటలు దెబ్బ తినడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం నష్టపోయిన పంటలను త్వరితగతిన సర్వే నిర్వహించి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని కోరుతున్నారు.



అద్దంకివారిలంకలో బొప్పాయి తోటలో తగ్గిన వరద

బియ్యం కార్డుల పంపిణీకి సర్వం సిద్ధం

జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయ భాస్కర్

ప్రజాశక్తి - అమలాపురం

క్యూఆర్ కోడ్ బేస్డ్ స్మార్ట్ బియ్యం కార్డులను వచ్చే నెల 6న పంపిణీకి సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయాన్ని అమలులోనికి తీసుకుని వచ్చిందన్నారు. చౌక ధరల దుకాణాల నిత్యావసర పదక లబ్ధిదారులకు పంపిణీ చేసిన రేషన్ గుర్తింపు కార్డుల స్థానంలో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డు లను పంపిణీ చేయడానికి సన్నాహాలు చేసిందన్నారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా 5,31,926 రేషన్ కార్డు దారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులు అందరికీ కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. ఆ మేరకు కార్డులు జారీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డులకూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించి ఎటిఎం కార్డు పరిమాణంలో రూపొంది ంచిందని అన్నారు. కార్డు ముందు వైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, కుటుంబ పెద్ద చిత్రం, రేషన్ దుకాణం సంఖ్య క్యూఆర్ కోడ్ వంటి సెక్యూరిటీ ఫీచర్లు ఉంటాయని అన్నారు. ఈ-పోస్ నూతన యంత్రాల సాయంతో కార్డుపై ఉన్న క్యూబర్ కోడ్ స్కాన్ చేస్తే కుటుంబానికి సంబంధించి తీసుకునే సరుకుల వివరాలన్నీ కనిపించేలా కార్డును డిజైన్ చేశారన్నారు. కుటుంబ పెద్ద ఫోటో, కుటుంబ సభ్యుల పేర్ల వివరాలు, దీని ద్వారా లబ్ధిదారుల గుర్తింపు మరింత తేలిక అవుతుందన్నారు. కార్డుదారులకు దుకాణాల వద్ద గంటల కొద్దీ పడిగాపులు కాయాల్సిన అవసరం ఉండదని సర్కార్ భావించి తాజాగా ప్రభు త్వం అత్యంత ప్రతిష్టాత్మకం గా కొత్తగా తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు ఆయా ముద్రణ సంస్థల కార్యా ల యాల నుంచి జిల్లాలోని మండలాలకు చేరుతున్నాయన్నారు. ఇప్పటికే పాత కార్డులు పొందిన వారితో సహా కొత్త వారికి కూడా ఈ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారన్నారు. అర్హతే ప్రధాన ఏకైక ప్రామాణికంగా కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. కాగా, అర్హత జాబితాల్లో తమ పేరును నిర్ధారణ చేసుకునే అవకాశం కూడా రాష్ట్ర ప్రభుత్వం వైబెసైట్ ద్వారా కల్పించిందన్నారు. ఇందుకు అనుకూలంగా జాబితాలను సచివాలయాల్లో అందుబాటులో ఉంచిందన్నారు. లబ్ధిదారుల జాబి తాల్లో పేర్లు ఉన్నవో లేదో తెలుసుకోవాలని భావిస్తే వెబెసైట్ ద్వారా హోమ్ పేజీలో ఉన్న సర్వీసు రిక్వెస్ట్ స్టేటస్ లింక్ పై క్లిక్ దరఖాస్తు సమయంలో పొందిన నంబరు సమోదు చేయాలని దీంతో రేషన్ కార్డు దరఖాస్తు ఏ దశలో ఉందో పూర్తి సమాచారం తెలుస్తుందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల జారీ ద్వారా నిత్యవసరాల పంపిణీ పూర్తి పారదర్శకంగా చే పట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. కొత్త స్మార్ట్ కార్డులు ఆధారంగా లబ్ధిదారులు సెప్టెంబర్ నెల నుంచి రేషన్ సరుకులు పొందుతారని తెలిపారు. త్వరలో స్మార్ట్ ఈ-పాస్ మిషన్లను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు రానుందన్నారు. ఇప్పుడు ఇస్తున్న స్మార్ట్ కార్డులను ఈ యంత్రం ద్వారా సైప్ చేస్తే కార్డుదారుల వివరాలు వస్తాయని అన్నారు.

ధర్నా విజయవంతానికి సిఐటియు పిలుపు

15న విజయవాడలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ధర్నా



సిఐటియు ఆధ్వర్యంలో సమావేశమైన భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి - కాట్రేనికోన

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 15న విజయవాడ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాకు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని పల్లంకుర్రు భవణ నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం సుబ్రహ్మణ్యేశ్వర గుడి వద్ద యూనియన్ అధ్యక్షులు గంజా సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడిచిన భవణ నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించలేదని విమర్శించారు. బిల్డింగ్ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు కొంత ఉపశమనం కలిగేది అన్నారు. గత వైసిపి ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేయడంతో అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి అధికారములోకి వస్తే బిల్డింగ్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును యథావిధిగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అయితే ఇచ్చిన హామీను నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. కార్మిక శాఖ మంత్రి సుభాష్ ను ఇప్పటికే ఐదు సార్లు కలిసి వినత పత్రం ఇచ్చిన ఫలితం లేదని అన్నారు. అందువల్లనే ఈ మధ్యకాలంలో రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర పిలుపు మేరకు సెప్టెంబర్ 15 విజయవాడలో రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు యథావిధిగా కొనసాగించాలని ధర్నాకు పిలుపు ఇచ్చామన్నారు. ఈ పిలుపులో భవన నిర్మాణ కార్మికులంతా తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోరాట ఫలితంగా తిరిగి వెల్ఫేర్ బోర్డును సాధించుకోవాలని కార్మికుల ఒదరూ లేబర్ ఆఫీసులో భవన నిర్మాణ కార్మికుల పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ విత్తనాల రాంబాబు, యూనియన్ ప్రధాన కార్యదర్శి విపర్తి మోహన్‌రావు, సహా య కార్యదర్శి ఇసుకపట్ల ప్రసాద్ , వాకపల్లి వెంకటేశ్వరరావు, నందేశ్వరరావు, విప్పర్తి రమేష్, బొంతుప్రసాద్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ జి.నరేష్

చవితి ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

వినాయక చవితి ఉత్సవాలు ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో కమిటీ సభ్యులు నియమ నిబంధనలు పాటించాలని ఎస్‌పి జి.నరేష్ తెలిపారు. చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో వినాయక చవితి వేడుకలకు ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా కమిటీ సభ్యులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ మండపాలకు పోలీస్ అనుమతి తప్పని సరిగా ఉండాలన్నారు. లౌడ్ స్పీకర్లకు సాయంత్రం 6 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే అనుమతి ఉందన్నారు. డీజేలు ఏర్పాటు చేసేందుకు అనుమతి లేదన్నారు. మండపంలో అగ్ని ప్రమాదాలు విద్యుత్ భద్రత చర్యలు తప్పకుండా ఉండాల న్నారు. బాణసంచా పేల్చేందుకు అనుమతి లేదన్నారు. మద్యం సేవించి అల్లర్లకు దిగి ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించినా ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు నాగిరెడ్డి వెంకటరత్నం, నాగిరెడ్డి సత్యానందం, గుండుమల్ల రాంబాబు, కొత్తపల్లి రాంబాబు, సిరంగుల సతీష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలి అన్నపూర్ణ డే కేర్ హోమ్ వద్ద కెఎస్‌ఆర్.టెంట్ హౌస్ అధినేత వెలగల కాశిరెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో మట్టి గణనాథుని ప్రతిమలు విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి పంచిపెట్టారు.

డిప్యూటీ ఎంపిడిఒగా శ్రీనివాసరావు


ప్రజాశక్తి - రావులపాలెం

రావులపాలెం డిప్యూటీ ఎంపిడిఒగా ఎం.శ్రీనివాసరావు భాద్యతలు చేపట్టారు. ఈయన రాయవరం మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన జి.కృష్ణ ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. దీంతో ఈ పోస్టు ఖాళీ అయింది. బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు మాట్లాడుతూ రావులపాలెం మండల పరిధిలో అన్ని గ్రామ పంచాయ తీలపై అవగాహన కలిగించుకుని మౌలిక సదుపాయాలు సక్రమంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఇచ్చారు. శ్రీనివాసరావుకు పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

కార్టూ'నిజం'



డాక్టర్ సీతకు సేవా పురస్కారం



సిఆర్‌సిలో సేవా పురస్కారాన్ని అందుకుంటున్న సీత

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలికి చెందిన అన్నపూర్ణ డే కేర్‌హోమ్ నిర్వాహకురాలు ఫిజియోథెరపీ డాక్టర్ సాయిసీత మదర్ థెరిసా ఎడ్యుకేషన్ సొసైటీ నుంచి మదర్ థెరిసా జాతీయ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం రావులపాలెం సిఆర్‌సిలో విక్టరీ వెంకట్ రెడ్డి, సి ఆర్‌సి అధ్యక్షులు మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ పుర స్కారా న్ని అందజేశారు. కార్యక్రమంలో శిల్పి వడియార్ స్వర్ణాంధ్ర రాంబాబు, ఐఇ కుమార్, వీరరాఘవ రెడ్డి, వర్మ, నరేష్ కుమార్‌రెడ్డి, అంజిరెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం దాతలు విరాళాలు అందజేశారు. ఏలూరు ఇరగవరపు గ్రామానికి చెందిన వియంఆర్‌టి.రాజు, వెంకట సుష్మ దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,10,116, గుంటూరు జిల్లా తాడేపల్లి చెందిన దేగల రాంబాబు, కోమల దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.50,116 విరాళాన్ని ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వృద్ధుని దుర్మరణం

ప్రజాశక్తి – ఉప్పలగుప్తం

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు దుర్మరణం చెందాడు. ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. వానపల్లిపాలెంకు చెందిన కోళ్ల వీర రాఘవులు(75) ఆదివారం ఉప్పలగుప్తం నుంచి వానపల్లిపాలెం సైకిల్‌పై వెళుతుండగా వెనుక నుంచి ఐషర్ వ్యాన్ ఢీకొందన్నారు. ఈ ఘటనలో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతుని భార్య వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేశామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

చెల్లిని చూసేందుకు వచ్చి..

ప్రజాశక్తి–గోపాలపురం

చెల్లిని చూసేందుకు వచ్చి రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని సాగిపాడు శివారులో ఆదివారం చోటు చేసుకుంది.. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కొవ్వూరు మండలం తోగుమ్మికి చెందిన ముప్పిడి నరేష్ (26) అత్తగారింటిలో ఉన్న తన చెల్లిని చూసేందుకు గుడ్డిగూడెం వచ్చాడు. సాగిపాడులో ట్రక్ ఆటో బలంగా ఢీకొట్టడంతో నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన బాలును గోపాలపురం సిహెచ్‌సికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించినట్టు తెలిపారు. నరేష్ తల్లి నాగమణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. నరేష్ అవివాహితుడు.

పేకాడుతున్న 8 మంది అరెస్ట్

ప్రజాశక్తి – రామచంద్రపురం

మండలం లోని కె.గంగవరం రైల్వే ట్రాక్ వద్ద పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని ఆదివారం అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రూ.4 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కె.గంగవరం ఎస్ఐ జానీబాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి – జగ్గంపేట

మండలంలోని జె. కొత్తూరు శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. వారి నుంచి రూ.10,250 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి – ఆలమూరు

ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి ఆలయ అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ఈ ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీ ఛైర్మన్‌గా బైరిశెట్టి రాంబాబు, సభ్యులుగా బొబ్బా రాంబాబు, అయినవిల్లి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, కట్టా శ్రీనివాస్, కొప్పాడి జయరాజు, ద్విభాష్యం సత్యలక్ష్మి, చిన్నం సుబ్బలక్ష్మి, దారా దుర్గాభవాని, సబ్బవరపు రామాయమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, మాజీ జడ్పిటిసి రామానుజుల శేషగిరిరావు, ఎఎంసి ఉపాధ్యక్షుడు కేతా రాంబాబు, జనసేన నేత కొత్తపల్లి నగేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శానిటేషన్ పనులు వేగవంతం

ప్రజాశక్తి – అయినవిల్లి

వీరవల్లిపాలెం గ్రామంలో గోదావరి వరదల వలన ముంపునకు గురైన ప్రాంతంలో వరద తగ్గుముఖం పట్టింది. దీంతో ఆదివారం గృహాల్లో బ్లీచింగ్, ఫాగింగ్, శానిటేషన్, దోమల మందు పిచికారీ చేశామని చేశామని గ్రామ సర్పంచ్ సలాది బుచ్చిరాజు తెలిపారు ముంపు ప్రాంతాల్లో అంటూ వ్యాధులు వ్యాపించకుండా గోదావరి వరద తగ్గిన వెంటనే శానిటేషన్ ప్రతి ఇంటి వద్ద చేస్తామని పంచాయతీ కార్యదర్శి కె.బుల్లి వీరన్న, సర్పంచ్ బుచ్చిరాజు తెలిపారు.

మాజీ మంత్రి కన్నబాబుకు వైసిపి నేతల పరామర్శ

ప్రజాశక్తి – మామిడికుదురు

పితృవియోగంతో బాధపడుతున్న మాజీ మంత్రి కురసాల కన్నబాబును మామిడికుదురుకు చెందిన వైసిపి నేతలు ఆదివారం పరామర్శించారు మండపేట నియోజకవర్గ పరిశీలకులు కటకంసెట్టి ఆదిత్య కుమార్, కూనపరెడ్డి రాంబాబు, తులా గోపాలకృష్ణ, ఏడిద లక్ష్మణరావు, సలాది సతీష్, వర్ధినేని రాము తదితరులు సత్యనారాయణ చిత్రపటం వద్ద పుష్పాలు ఉంచి నివాళులర్పించారు

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి – పెద్దాపురం

స్థానిక మెయిన్ రోడ్డులోని తాళ్లూరి వారి సత్రంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు రొటేరియన్స్ జిఎస్‌వి.రావు, కెఎస్ఆర్‌కె.చౌదరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్దాపురం రోటరీ బ్లడ్ బ్యాంక్ సహాయ సహకారాలతో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యవంతమైన యువత రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలు నిలపాలన్నారు.

నేడు హుండీల లెక్కింపు

ప్రజాశక్తి – పెద్దాపురం

మరిడమ్మ ఆలయ హుండీల ఆదాయాన్ని సోమవారం లెక్కించనున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి తెలిపారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించిన అధికారులు, అనువంశిక ధర్మకర్త చింతపల్లి శ్రీహర్ష, కమిటీ సభ్యులు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో హుండీలను తెరిచి లెక్కింపు జరుపుతారన్నారు. అలాగే అమ్మవారికి సమర్పించిన కోళ్లు, మేకలు, ఎనుపోతులు అమ్ముకునే హక్కు, యాత్రికుల నుంచి తీసుకునే హక్కు, కొబ్బరికాయలలో సగభాగం తీసుకునే హక్కుకు సంబంధించి టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తామని తెలిపారు.

వేగవంతంగా రీ సర్వే

ప్రజాశక్తితో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆర్‌జెడి కుమార్





ప్రజాశక్తి – కాకినాడ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీసర్వేను వేగవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రీజనల్ జాయింట్ డైరెక్టర్(ఆర్‌జెడి) సిహెచ్‌విఎస్ఎస్.కుమార్ తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జరుగుతున్న రీ సర్వేకి సంబంధించిన అంశాలను ఆయన ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు.

మీ ఉద్యోగ ప్రస్థానం గురించి తెలపండి.?

2007లో ఎపిపిఎస్‌సి గ్రూప్ 1 పరీక్షల్లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ప్రస్థానాన్ని శ్రీకాకుళంలో ప్రారంభించాను. రెండేళ్ల అనంతరం తూర్పుగోదావరి జిల్లాకి బదిలీపై వచ్చాను. అనంతరం విశాఖపట్నం జిల్లాకి బదిలీ కాగా, మూడున్నర సంవత్సరాల తర్వాత అమరావతి రాజధానికి బదిలీ అయ్యి వెళ్లాను. అక్కడ మూడేళ్లు పనిచేసి ఉద్యోగోన్నతిపై రీజనల్ డిప్యూటీ డైరెక్టర్‌గా 2018లో కాకినాడ వచ్చాను. ఏడాదిన్నర పనిచేసిన తర్వాత వక్ఫ్ బోర్డు సర్వే కమిషనర్‌గా విధులు నిర్వర్తించాను. ఆ తర్వాత సామర్లకోట సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆంధ్రప్రదేశ్ సర్వే ట్రైనింగ్ అకాడమీకి జేడీ అండ్ వైస్ ప్రిన్సిపల్‌గా పని చేసి ఇటీవల మల్టీ జోన్–1 ఆర్‌జెడిగా ఉద్యోగోన్నతి వచ్చింది. కాకినాడ కేంద్రంగా 13 జిల్లాల అధికారిగా పదోన్నతి లభించడం ఆనందంగా ఉంది. అమరావతి రాజధానిలో 33 వేల ఎకరాల భూమిని రికార్డ్ స్థాయిలో సర్వే నిర్వహణ చేయడం చర్యలు తీసుకున్నాను. దీనికి గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నుంచి చీఫ్ మినిస్టర్ స్టేట్ అవార్డు అందుకున్నాను.

ఫేజ్-1లో రీ సర్వే ఎంతవరకు పూర్తయింది.?

గత ప్రభుత్వం వెర్షన్ 1.0 ద్వారా రీసర్వే చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెర్షన్ 2.0 పేరుతో ఆధునిక టెక్నాలజీ ద్వారా రీ సర్వే పనులను వేగవంతంగా చేస్తున్నాం. ఉమ్మడి జిల్లాలో మిగిలిపోయిన గ్రామాలలో రీ సర్వే పనులు చేపట్టాం. దీనిలో భాగంగా పేజ్ 1లో కాకినాడ జిల్లాలో 15 గ్రామాలలో సర్వే పూర్తి చేశాం. ఎపి రీ సర్వే ప్రాజెక్టు మోడల్ టెక్నాలజీ ద్వారాగా ఈ పనులను చేపట్టాం. తూర్పుగోదావరి జిల్లాలో 16 గ్రామాలకు గానూ 11 గ్రామాలలో రీ సర్వే పూర్తయింది. కోనసీమ జిల్లాలో 17 గ్రామాలకు 15 పూర్తయ్యాయి.

ఫేజ్ -2లో రీ సర్వే పనులు ఎక్కడ జరుగుతున్నాయి.?

ఫేజ్-2లో 13వ నోటిఫికేషన్ పబ్లికేషన్ ప్రకారం రీ సర్వే పనులు జరుగుతుండగా కాకినాడ జిల్లాలో 14 గ్రామాల్లో ఇప్పటికే సర్వే పనులు ప్రారంభం కాగా 2 గ్రామాల్లో పూర్తయ్యాయి. ఇంకా 12 గ్రామాల్లో పూర్తి కావాల్సి ఉంది. తూర్పుగోదావరి జిల్లాలో 15 గ్రామాల్లో సర్వే పనులు ప్రారంభం కావలసి ఉంది. కోనసీమ జిల్లాలో 29 గ్రామాలకు ప్రస్తుతం ఒక గ్రామం మాత్రమే పూర్తయింది. ఇంకా 28 గ్రామాలలో సర్వే పనులు ప్రారంభం కావలసి ఉంది.

ఫేజ్-3లో గ్రామ సరిహద్దులు ఏ విధంగా నిర్ధారణ.?

పేజ్ 3 రీసర్వేలో గ్రామ సరిహద్దులను సర్వే చేసి కొలతలను నిర్ధారణ చేస్తున్నాం. కాకినాడ జిల్లాలో 80 గ్రామాలకు గానూ ఇప్పటికే 70 గ్రామాల్లో పూర్తయ్యాయి. తూర్పుగోదావరి జిల్లాలో 48 గ్రామాలకు గానూ ఇప్పటికే 25 గ్రామాల్లో సరిహద్దు కొలతల నిర్ధారణ జరిగింది. అలాగే కోనసీమ జిల్లాలో 105 గ్రామాలకు గాను 35 గ్రామాలను పూర్తి చేసాము. తగిన సిబ్బంది అందుబాటులోనే ఉండడం వలన రిసర్వే పనులను అనుకున్న షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయగలుగుతున్నాము. త్వరలోనే పనులు పూర్తవుతాయి.

మట్టిరోడ్లతో దళితవాడల్లో ఇక్కట్లు

భూస్వాముల పంట పొలాలకు సిమెంట్ రోడ్లు



చర్చి పేట వద్ద దళిత నివాసాలకు వెళ్లే రోడ్డు దుస్థితి

ప్రజాశక్తి – రామచంద్రపురం

వర్షం వస్తే దళితవాడలలో నేటికీ సరైన రోడ్డు సదుపాయం లేక ఇక్కట్లకు గురవుతున్నారు. రామచంద్రపురం మండలంలోని తోటపేటలో దళితులకు నేటికీ మట్టిరోడ్డే ఉండటంతో వర్షం వస్తే నడవడానికి కూడా వీలు లేకుండా ఉందని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తోటపేట పరిధిలోని ఆర్పిఎం చర్చి పక్కన గల దళితులకు నేటికీ రోడ్డు సదుపాయం లేక మట్టిలోనే నడుస్తున్నారు. వర్షం వస్తే రాత్రి సమయంలో ఈ రోడ్డుపై నడవాలంటే పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అదేవిధంగా ఇక్కడ తోట త్రిమూర్తులు నగర్ నుంచి గాంధీనగర్ దళితవాడకి వెళ్లేందుకు కాలువ కొట్టు రోడ్డు అధ్వానంగా ఉంది. ఈ మట్టి రోడ్డుపై వర్షం వస్తే నడిచేందుకు కూడా వీలులేదు. దీంతో జారి పడి పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామంలో దళితవాడలకు రోడ్డు సదుపాయం కల్పించాలని కనీసం కంకర రోడ్లైన వెయ్యాలని గ్రామస్తులు కోరుతున్నారు. గత మూడు ఏళ్ల క్రితం గ్రామానికి ఎన్ఆర్‌జిఎస్ రోడ్డు మంజూరు అయ్యాయి. వీటిలో రూ.25 లక్షలతో సిమెంట్ రోడ్డు పంట పొలాలకు గ్రామానికి చెందిన భూస్వామి వేయించుకున్నారు. అదేవిధంగా భూస్వామి పంటపొలాలకు మరో ఎన్ఆర్ ఎస్ రోడ్డు రూ.25 లక్షలతో వేయించుకున్నారు. దళితులకు జనం రాకపోకలు సాగించే ప్రాంతాల్లో రోడ్లు వేయకుండా పలువురు పంట పొలాలకు సిమెంట్ రోడ్లు వేయడంపై పలు విమర్శలు వెల్లువెత్తు న్నాయి. దీనిపై ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు స్పందించి చర్చి పేట వద్ద రోడ్డును, తోట త్రిమూర్తులు కాలనీ నుంచి గాంధీనగర్ కు వెళ్లే రోడ్లను వెంటనే ఆధునికీక రించాల ని ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



భూస్వామి పంట పొలానికి వెళ్లే మార్గంలో ఏర్పాటు సిమెంట్ రోడ్డు

విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి – ప్రత్తిపాడు

విద్యారంగంలో ఉన్న సమ స్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.6400 కోట్లు ఉన్నాయని గుర్తు చేశారు. తల్లికి వందనం పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ ఛార్జీలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని ఆయన కోరారు. ప్రత్తిపాడులో జూనియర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే జిఒ నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సిద్దు, మండల కార్యదర్శి నరసింహ, మండల నాయకులు శివమణి, భానుబాబు, నాని, అశోక్, హరి, పండు, వంశి, రాణి, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి – ముమ్మిడివరం

రాజ్యాంగ పరి రక్షణకు అందరు కృషి చేయాలని నియోజకవర్గ రాజ్యాంగ పరిరక్షణ సమితి పేర్కొంది. మండలంలోని గాడిలంక లోని బాబా నగర్, అన్నంపల్లి పంచాయతీ పరిధిలోని పెద, చిన పేట మరియు రాంజీ నగర్ తదితర గ్రామాల్లో ఆదివారం 'ఇంటింటికీ భారత రాజ్యాంగం'పై అవగాహనా సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ రాజ్యాంగ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెనుమాల సుధీర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాలలోని మనువాద, మతోన్మాద శక్తులు రాజ్యాంగంపై దాడి చేస్తూ పౌర హక్కులను కాలరాస్తూన్నాయన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలపై జరిగే దాడుల నుంచి వారికి రక్షణ కల్పించెందుకు రూపొందించిన అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. వీటిని తిప్పి కొట్టాలంటే గ్రామాలో రాజ్యాంగ పరిరక్షణకు చైతన్యవంతమైన పాత్రను పోషించాలని సూచించారు. అలాగే కేంద్ర,రాష్ట్రాలు ప్రభుత్వాలు సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి, దుర్వినియోగం చేస్తున్నాయని, సబ్ ప్లాన్ నిధులను ఆయా వర్గాల సంక్షేమానికే వెచ్చించేలా, అంబుడ్స్‌మెన్ చట్టం పరిధిలోకి తీసుకురావాలన్నారు. ప్రతి గ్రామంలోనూ చదువుకున్న యువత ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెట్టా శ్రీనివాస్, ఇసుక పట్ల పాపారావు, తాటిపాక దుర్గ బాబు, యలమంచిలి సురేష్, కుంచె చినబాబు, శరత్, నేరేడుమిల్లి అబ్బులు, ఎల్ఎల్.మూర్తి, కె.వెంకటాచారి, ఆయా గ్రామాలకు చెందిన వరసాల సత్యనారాయణ, పాము శ్రీనివాస రావు, రేవు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం ప్రశంసనీయం

ప్రజాశక్తి – అమలాపురం

కోనసీమ కాపు ఉద్యోగ సేవా సమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు అందిస్తున్న ఆర్థిక సాయం ప్రశంసనీయమని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. కోనసీమ కాపు ఉద్యోగ సేవ సమితి ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన 75 మంది కాపు విద్యార్థులకు రూ.5లక్షలు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమలాపురం మండలం సమనస ఢిల్లీ పబ్లిక్ స్కూలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఉపకార వేతనాలు కాపు సంఘ నాయకులు అందించారు. సంఘం కోనసీమ అధ్యక్షుడు నల్లా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కాపు సంఘం నాయకులు ఆకుల రామకృష్ణ, గౌరవ అధ్యక్షుడు పిఆర్‌డిఇఇ అన్యంరాంబాబులు మాట్లాడుతూ కాపుసంఘంలో ఆర్థికంగా ఉండి ప్రతిభ గల పేద విద్యార్థులకు చేయుతగా ఈ సాయం అందించామన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగాల్లో స్థిర పడాలని అన్నారు. కాపు సంఘం నేతలు నల్లా విష్ణుమూర్తి, త్సవటపల్లి నాగేంద్ర మాట్లాడుతున్న ప్రతిభ గల కాపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కాపు ఉద్యోగ సేవా సమితిని అభినందించారు. కార్యక్రమంలో అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, ఎఎంసి ఛైర్మన్ అధికారి జయవెంకట లక్ష్మి సంఘం ప్రధాన కార్యదర్శ పండి శివ మారుతిప్రసాద్, సంఘం నాయులు పొతంశెట్టి దొరబాబు, నంద్యాల నాయుడు, వేమన సత్యనారాయణ, నంద్యాల మను విహర్, పనసా రామకష్ణ, వంగా అయ్యప్ప, కోళ్ల స్వామి, లింగోలు పండు, యాళ్ల నాగ సతీష్, చిక్కం మహేష్, బొర్రా ఈశ్వరరావు, కాపు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పలువురికి సేవా పురస్కారాలు

ప్రజాశక్తి – రావులపాలెం

స్థానిక సిఆర్‌సి ఫంక్షన్ హాల్లో మదర్‌థెరిసా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ సేవా పురస్కారం 2025 కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ సామాజిక రంగాల్లో విశేష సేవలందిస్తున్న వారిని ఈ అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా రక్తదానంలో విశేష కషి చేసిన రావులపాలెంకి చెందిన బోయిడి వీర వెంకట సత్యనారాయణ (బద్రి)ని పురస్కారానికి ఎంపిక చేసి, సిఆర్‌సి వ్యవస్థాపకులు డాక్టర్ గొలుగూరు వెంకటరెడ్డి, సిఆర్‌సి అధ్యక్షులు నాగమోహన్ రెడ్డి మెమెంటో అందజేసి సన్మానించారు. అనేకమంది ప్రాణాలను కాపాడిన ఆయన సేవలను ప్రముఖులు ప్రశంసించారు. సొసైటీ అధినేత డాక్టర్ దిడ్ల కిషోర్ మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా సమాజానికి అందిస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి జాతీయ సేవా పురస్కారం 2025 అందించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సామాజిక సేవకులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** నగరం కి చెందిన రంగస్థల కళాకారుడు కళా భూషన్ డాక్టర్ మంగం సత్యనారాయణ ఆదివారం మదర్ థెరిసా జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. రావులపాలెం సిఆర్‌సిలో ఊబలంకకు చెందిన మదర్‌థెరిసా ఎడ్యుకేషనల్ సొసైటీ 17వ వార్షికోత్సవ సభలో ఈ పురస్కారం అందజేశారు. గుడివాడకు చెందిన సిఐ రమణమ్మ, శిల్పి రాజకుమార్ వడయార్ తదితర చేతుల మీదుగా సత్యనారాయణ ఈ పురస్కారం అందుకున్నారు ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి – అయినవిల్లి

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని ఆదివారం అమలాపురానికి చెందిన తాటిపర్తి వెంకట రమేష్, ఉదయ భానులక్ష్మి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి రూ.10,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ తెలిపారు వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.

పుట్టిన తేదీ ధ్రువీకరణ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నేను ఆలపాటి శ్రీరామచంద్రమూర్తి. తండ్రి వెంకటేశ్వరరావు, (లేటు) తల్లి సుబ్బాయమ్మ. (లేటు) డోర్‌నెంబర్,1-19. పడమర చోడవరం నల్లజర్ల మండలం. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన దంపతులకు. **01-01-1965 వ సం॥లో** జన్మించి ఉన్నాను ఈ తేదీ నా యొక్క స్కూలు స్టడీ సర్టిఫికెట్ అనుసరించి ధ్రువీకరించబడినది ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న, నేటి నుండి ఏడు రోజుల్లోగా కొవ్వూరు ఆర్డీవో. నల్లజర్ల తాసిల్దార్. పడమర చోడవరం. గ్రామపంచాయతీకి గాని తెలియజేయగలరు .

ఆలపాటి శ్రీరామచంద్రమూర్తి
తండ్రి వెంకటేశ్వరరావు,డోర్‌నెంబర్1-19. పడమర చోడవరం. నల్లజర్ల మండలం. తూర్పుగోదావరి జిల్లా. ఆంధ్రప్రదేశ్. పిన్ 534111. ఫోన్‌నెంబర్,9440452279

ప్రకటన

మహారాజశ్రీ IX అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి : కొవ్వూరు

I.A.No.973/2022 in A.S.No /2022

Between:

పిటిషనరు : కుందుల వీరవెంకట సత్యనారాయణ
మరియు
రెస్పాండెంట్లు :
పూసరపు వీరరాఘవయ్య మరియు వగైరా
8వ రెస్పాండెంటు : పేరిచర్ల సుబ్బరాజు, S/o.లచ్చిరాజు, డోరునెం.3-73, పెండ్యాల, నిడదవోలు మండలం.
9వ రెస్పాండెంటు : చేకూరి జగన్నాథరాజు, S/o.అప్పలరాజు, డోరునెం.15-36/2, K.V.P.కాలనీ, ఉయ్యూరు.

పై నెంబరు గ్రంథములో శ్రీకోర్టు వారు పలుమార్లు నోటీసులు ఆర్డరు వేసియున్నప్పటికి మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు యొక్క ఆర్డరు ప్రకారము పై నెంబరు గ్రంథము **ది.29.08.2025 ఉ.10.30 ని॥లకు** వాయిదా అయివున్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల పరోక్షము గావింప బడుదురని ఈ ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది.

N.V.S.S.P.Rama Mohan
N.V.S.Ramanujum
తణుకు Advocates, Tanuku.
తేది.23-08-2025 Cell: 9848369653.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
డి.నెం.20-23-8, మెయిన్ బ్రాంచ్, రాజమండ్రి-533104. ఫోన్ : 0883-2475691

అనుబంధం - 16

ఇ-వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరా & స్థిరాస్తుల అమ్మకము)

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఆర్యాపురం, రాజమండ్రి యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం ఈ క్రింది ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

బ్యాంకు బకాయిలను వసూలు చేయడానికి క్రింద పేర్కొన్న సందర్భాలలో ఛార్జ్ చేయబడిన ఆస్తి/ఇల యొక్క ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 ప్రకారం) **"ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఏదో అలాగే"** మరియు ఇక్కడ పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజానీకమునకు తెలియజేయబడింది.

సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో అమ్మకానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు అప్‌లోడ్ చేయబడినవి

ఆస్తి "ఎక్కడ ఉందో అలాగే ఉన్నది మరియు ఏది ఉన్నదో అదే విధంగా" పద్ధతిలో తేది.10-09-2025 విక్రయించబడుతుంది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ ముగ్ధ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, ప్రొప్రయటర్ : శ్రీ వీరపనేని శ్రీ కృష్ణ **(82107),** 29-6-7, జయశ్రీ టాకీస్ రోడ్, రాజమండ్రి-533104 మరియు మెస్సర్స్ ముగ్ధ ప్రింట్ ప్యాక్, ప్రొప్రయిటర్ : వీరపనేని శ్రీ లక్ష్మి **(87620),** రోడ్ నెం.15, ఆటో నగర్, రాజమండ్రి-533105. మరియు

సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సహ-ఆస్తి యజమానుల పేరు : 1) శ్రీ రావిపాటి వివేకానంద తండ్రి : లక్ష్మీనారాయణ చౌదరి, డి.నెం.25-3-6/1, జయకృష్ణపురం, రాజమండ్రి, 2) శ్రీ కంటిపూడి శ్రీనివాస్, తండ్రి : రామమోహనరావు, డి.నెం.25-1-2, జయకృష్ణపురం, రాజమండ్రి.

ఆస్తులను విక్రయించుట ద్వారా రావలిసన బకాయి మొత్తం :

తేదీ: 13-10-2023 నాటికి **SSILON** ఖాతా నం: **32** కు చెంది మొత్తం బకాయిలు **రూ.36,61,020/-** (అక్షరాలలో ముప్పై ఆరు లక్షల అరవై ఒక్క వేల ఇరవై రూపాయలు మాత్రమే) మరియు **SSILON** ఖాతా నెం: **33** కు చెంది మొత్తం **రూ.2,21,83,615/-** (అక్షరాలలో రెండు కోట్ల ఇరవై ఒక లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే) **SSILON** ఖాతా నం: **36** మొత్తం **రూ.4,10,86,901/-** (అక్షరములలో నాలుగు కోట్ల పది లక్షల ఎనభై ఆరు వేల తొమ్మిది వందల ఒక రూపాయలు మాత్రమే) మరియు **SSILON** ఖాతా నెం: **37** మొత్తం **రూ.78,07,516/-** (అక్షరాలలో డెబ్బై ఎనిమిది లక్షల ఏడు వేల ఐదు వందల పదహారు రూపాయలు మాత్రమే) మొత్తం కలిపి **రూ.7,47,39,052/-** (అక్షరాలలో ఏడు కోట్ల నలభై ఏడు లక్షలు ముప్పై తొమ్మిది వేల యాభై రెండు రూపాయలు మాత్రమే) + తేది.**14.10.2023** నుండి వర్తించే వడ్డీ రేటు, వర్తించే రేటు మరియు ఖర్చులు మొదలైన వాటి తో సహా ఇప్పటి వరకు అయిన ఖర్చులు మరియు ఇతర ఖర్చులు **(ఖాతాలలో ఏవైనా చెల్లింపులు జరిగితే తక్కువ)** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించవలయును.

బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటార్ : ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఆర్యాపురం, రాజముండ్రి

బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్థుల వివరములు

ఐటమ్ నెం.1 : తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం పరిధిలో, రాజానగరం మండలం, పాలచర్ల గ్రామం, పాలచర్ల రెవిన్యూ, ఆర్ ఎస్ నెం.460/2 లో మొత్తము ఎకరా.6-54 సెంట్లు, తూర్పు వైపు ఎకరా.3-27 సెంట్లులో తూర్పులో దక్షిణం వైపు ఎకరా.0-52 సెంట్లు మరియు లేఅవుట్‌ను ఇంటి స్థలాలుగా మార్చగా, ప్లాట్ నెం.28 లో 1711.80 చ॥గ॥లు లేదా 1431.23 చ॥మీ॥ల విసీర్ణం గల స్థలం యొక్క డాక్యుమెంట్ నెం.3435/2012, తేది.16-04-2012 ప్రకారం యావత్తు ఆస్తి **శ్రీ ముగ్ధ ప్రింట్ ప్యాక్, ప్రొప్రైటర్ : వీరపనేని శ్రీ లక్ష్మి, భర్త : శ్రీ కృష్ణ** గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల రోడ్-125.0 అ॥లు, **దక్షిణం :** 30 అ॥ల లేఅవుట్ రోడ్-122.6 అ॥లు, **పడమర :** 40 అ॥ల లేఅవుట్ రోడ్-125.0 అ॥లు, **ఉత్తరం :** ప్లాట్ నెం.26 స్థలం-124.0 అ॥లు. **ఈ హద్దులలో 1711.80 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా.**

ఐటమ్ -1 ఆస్థి వివరములు : ఐరన్ షీట్ షెడ్డు వివరములు మొత్తం చ.అ.లు : 12,605 చ.అ.లు (100 కెవి పవర్ ట్రాన్స్‌ఫార్మర్, మరియు క్యాబిన్ లోని 6 టన్ ఏసి)

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--

సెక్యూర్డు చరా మరియు స్థిరాస్తులు (షెడ్డుతో సహా) రిజర్వు ధర : రూ.3,00,00,000/- (అక్షరాల మూడు కోట్ల రూపాయలు మాత్రమే)
ఇ.ఎం.డి. (బయానా) : రూ.30,00,000/- (అక్షరాల ముప్పై లక్షల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ తో పాటు ఇ.ఎం.డి డిపాజిట్ చేయుటకు తేది.10-09-2025, సాయంత్రం గం.04.00 వరకు వేలం తేది. : 10-09-2025

ఐటమ్ నెం.2 : తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం పరిధిలో, రాజమండ్రి రూరల్ మండలం, కోలమూరు గ్రామ పంచాయితీ ఏరియా, కోలమూరు గ్రామం, జిరాయితీ మెరక ఆర్ ఎస్ నెం.564/1-ఎ లో మొత్తము ఎకరా.3.20 సెంట్లలో ఎకరా.1-02 సెంట్లు వద్ద నీటి పంపింగ్ పథకానికి అవసరమైన పరిధిని మినహాయించిన తరువాత పడమర వైపు ఇంటి ప్లాట్లుగా మార్చగా 252.45 చ॥గ॥లకు సమానమగు 237.6 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం ప్రస్తుత క్రాస్ ట్రయాగింల్ బిట్ యొక్క డాక్యుమెంట్ నెం.9820/2006, తేది.18-10-2006 ప్రకారం యావత్తు ఆస్తి **శ్రీ వీరపనేని శ్రీ కృష్ణ, తండ్రి : పృధ్వి సింగ్** గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాటు నెం.5---41.60 అ.లు, **దక్షిణం :** ఇతరుల భూమి---49.10 అ.లు, **పడమర :** ఇతరుల భూమి---41.30 అ.లు, **ఉత్తరం :** 25 అడుగులు వెడల్పు లే అవుట్ రోడ్డు---53.60 అ.లు.

ఈ హద్దులలో 252.45 చ॥గ॥లు లేదా 237.6 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా.

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--

సెక్యూర్డు స్థిరాస్తి రిజర్వు ధర : రూ.38,80,000/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)
ఇ.ఎం.డి. (బయానా) : రూ.3,88,000/- (అక్షరాల మూడు లక్షల ఎనభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)
బిడ్ తో పాటు ఇ.ఎం.డి డిపాజిట్ చేయుటకు తేది.10-09-2025, సాయంత్రం గం.04.00 వరకు వేలం తేది. : 10-09-2025

ఐటమ్ నెం.3 : తూర్పు గోదావరి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో, కోరుకొండ మండలం, గాడాల గ్రామ పంచాయితీ పరిధిలో, గాడాల గ్రామ తాలూకా జిరాయితీ మెట్ట ఆర్ ఎస్ నెం.465 లో మొత్తము ఎకరా.3.00 సెంట్ల భూమిలో ఎకరా.0-09 సెంట్లు కాలువ కోసం సేకరించగా మిగిలిన ఎకరా.2.91 సెంట్లు భూమిని ఇంటి ప్లాట్లుగా మార్చగా లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.21 లో 300 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యొక్క డాక్యుమెంట్ నెం.9139/2007, తేది.13-09-2007 ప్రకారం యావత్తు ఆస్తి **శ్రీ వీరపనేని శ్రీ కృష్ణ, తండ్రి : పృధ్వి సింగ్** గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.24 లో స్థలం-45.00 అ॥లు, **దక్షిణం :** లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.22 లో స్థలం-60.00 అ॥లు, **పడమర :** లేఅవుట్ ప్లాన్ ప్రకారం 24 అ॥ల వెడల్పు రోడ్-45.00 అ॥లు, **ఉత్తరం :** లేఅవుట్ ప్లాన్ ప్రకారం 30 అ॥ల వెడల్పు రోడ్-60.00 అ॥లు.

ఈ హద్దులలో 300 చ॥గ॥లు లేదా 250.83 చ॥మీ॥ల చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా.

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--

సెక్యూర్డు స్థిరాస్తి రిజర్వు ధర : రూ.25,50,000/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)
ఇ.ఎం.డి. (బయానా) : రూ.2,55,000/- (అక్షరాల రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)
బిడ్ తో పాటు ఇ.ఎం.డి డిపాజిట్ చేయుటకు తేది.10-09-2025, సాయంత్రం గం.04.00 వరకు వేలం తేది. : 10-09-2025

ఐటమ్ నెం.4 : తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం పరిధిలో, రాజానగరం మండలం, పాలచర్ల పంచాయితీ బోర్డ్, పాలచర్ల రెవిన్యూ గ్రామ ఆర్ ఎస్ నెం.463/1, ఆర్ ఎస్ నెం.464/1 లో మొత్తము ఎకరా.5-07 సెంట్లు భూమి పంచాయితీ వారు ఆమోదించగా లేఅవుట్ ప్లాన్ నెం.17, తేది.15-07-1984 ప్రకారం ప్లాట్ నెం.10లో 300 చ॥గ॥లు, దక్షిణం వైపు 200 చ॥గ॥లు విసీర్ణం గల స్థలం యొక్క డాక్యుమెంట్ నెం.3679/2004, తేది.07-08-2004 ప్రకారం యావత్తు ఆస్తి **శ్రీ కంటిపూడి శ్రీనివాస్, తండ్రి : రామమోహనరావు** గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 30 అ॥ల రోడ్-30.0 అ॥లు, **దక్షిణం :** ప్లాట్ నెం.11 స్థలం-60.0 అ॥లు, **పడమర :** ప్లాట్ నెం.9 స్థలం-30.0 అ॥లు, **ఉత్తరం :** ఈశ్వర్ రామ్‌ప్రసాద్ గారి స్థలం-60.0 అ॥లు.

ఈ హద్దులలో 200 చ॥గ॥లు లేదా 167.22 చ॥మీ॥ల చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని సౌకర్యాలు మరియు ఈజుమెంటరీ హక్కులతో సహా.

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--

సెక్యూర్డు స్థిరాస్తి రిజర్వు ధర : రూ.10,80,000/- (అక్షరాల పది ఐదు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)
ఇ.ఎం.డి. (బయానా) : రూ.1,08,000/-(అక్షరాల ఒక లక్షా ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)
బిడ్ తో పాటు ఇ.ఎం.డి డిపాజిట్ చేయుటకు తేది.10-09-2025, సాయంత్రం గం.04.00 వరకు వేలం తేది. : 10-09-2025

ఐటమ్ నెం.5 : తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం, రాజానగరం మండలం, పాలచర్ల గ్రామ పంచాయితీ, పాలచర్ల గ్రామ ఆర్ ఎస్ నెం.463/1, ఆర్ ఎస్ నెం.464/1 లో మొత్తము ఎకరా.5-07 సెంట్లు భూమి పంచాయితీ వారు ఆమోదించగా లేఅవుట్ ప్లాన్ నెం.17, తేది.15-07-1984 ప్రకారం ప్లాట్ నెం.7లో ఉత్తరం వైపున 300 చ॥గ॥లు విసీర్ణం గల స్థలం యొక్క డాక్యుమెంట్ నెం.3667/2004, తేది.06-08-2004 ప్రకారం యావత్తు ఆస్తి **శ్రీ రావిపాటి వివేకానంద, తండ్రి : లక్ష్మీనారాయణ చౌదరి** గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 30 అ॥ల రోడ్-30.0 అ॥లు, **దక్షిణం :** నేమాని ఈశ్వర్ రామ్ ప్రసాద్ గారి స్థలం-60.0 అ॥లు, **పడమర :** ప్లాట్ నెం.8 స్థలం-30.0 అ॥లు, **ఉత్తరం :** ప్లాట్ నెం.6 లో స్థలం-60.0 అ॥లు.

ఈ హద్దులలో 200 చ॥గ॥లు లేదా 167.22 చ॥మీ॥ల చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అన్ని సౌకర్యాలు మరియు ఈజుమెంటరీ హక్కులతో సహా.

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--

సెక్యూర్డు స్థిరాస్తి రిజర్వు ధర : రూ.10,80,000/- (అక్షరాల పది ఐదు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)
ఇ.ఎం.డి. (బయానా) : రూ.1,08,000/- (అక్షరాల ఒక లక్షా ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)
బిడ్ తో పాటు ఇ.ఎం.డి డిపాజిట్ చేయుటకు తేది.10-09-2025, సాయంత్రం గం.04.00 వరకు వేలం తేది. : 10-09-2025

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసన మేరకు గల బకాయిల వివరములు :.... ఏమి లేవు
బహిరంగ ఇ-వేలం సమయం మరియు స్థలం లేదా అమ్మకం పూర్తయిన సమయం తర్వాత ఏదైనా ఇతర పద్ధతిలో జరుపబడును
(1) బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం :- ఆస్తుల దిగువ తెలుపబడినది, (2) పొడిగింపు : నిరంతర బిడ్డింగ్ ప్రక్రియ కొనసాగే వరకు (3) బిడ్ కరెన్సీ & యూనిట్ కొలత : ఇండియన్ రూపాయలలో ఉండును.

ఇ-వేలం తేది.10-09-2025 న ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గం॥ వరకు నిర్వహించబడుతుంది. అపరిమితంగా (10 నిమిషాల పొడిగింపు)
ఇ.ఎం.డి. చెల్లింవలసిన తేది & సమయం : తేది.10-09-2025 న సాయంత్రం 04.00 గంటల వరకు
ఆస్థి తనిఖీ కొరకు ఏదైనా బ్యాంక్ పని దినంలో తేది.25-08-2025 నుండి తేది.09-09-2025 వరకు కార్యాలయ సమయాల్లో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీతో సంప్రదించండి.

చెల్లింపు సమయం మరియు విధానం: విజయవంతమైన బిడ్డర్ ఇప్పటికే చెల్లించిన **EMD** (10%) ను సర్దుబాటు చేసిన తర్వాత, అమ్మకపు ధరలో 25% డిపాజిట్ చేయాలి, అంటే అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన తర్వాత వెంటనే, అదే రోజు లేదా తదుపరి పని దినం తర్వాత కాదు. అలా చేయకపోతే బిడ్డర్ డిపాజిట్ చేసిన ధనాన్ని జప్తు చేస్తారు. అమ్మకపు ధరలో మిగిలిన 75% సెక్యూర్డ్ ఆస్తి అమ్మకాన్ని నిర్ధారించిన 15వ రోజు లేదా అంతకు ముందు లేదా సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు వేలం కొనుగోలుదారు మధ్య వేలం తేదీ నుండి మూడు నెలలకు మించకుండా వ్రాతపూర్వకంగా అంగీకరించబడిన పొడిగించిన వ్యవధిలో చెల్లించబడుతుంది.

విక్రయించబడే స్థిరాస్తుల తనిఖీ తేదీ మరియు సమయం మరియు ఉద్దేశించిన బిడ్డర్లు ఆస్తులు మరియు వాటి వివరణ గురించి సంతృప్తి చెందాలి: -

మొబైల్ నంబర్‌తో వ్యక్తులను సంప్రదించండి: శ్రీ. పంద్రి వీర వెంకట కుమార్, తండ్రి : వీరభద్రరావు, అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ : ఆర్యాపురం, రాజమండ్రి. మొబైల్ నంబర్: 964222 2929, శ్రీ. టి. వేణుగోపాలరావు (అసోసియేట్, మెస్సర్స్ సూర్యాన్స్ అసోసియేట్స్, బ్యాంక్ ఆమోదించిన రిజల్యూషన్ ఏజెంట్లు), మొబైల్: 70753 35636

ఇతర నిబంధనలు : (ఎ) ఈ-వేలం బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ **SISL ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్** ద్వారా వారి వెబ్ పోర్టల్ https://www.baanknet.com లో నిర్వహించబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు ఈ-వేలం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నారని మరియు https://www.baanknet.com లో అందించిన మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ సృష్టించిన వర్చువల్ వాలెట్‌లో ఇంటెర్న్ డబ్బును డిపాజిట్ చేశారని నిర్ధారించుకోవాలి. **(బి)** లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ పత్రాలను సమర్పించడం, శిక్షణ/ ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్-డింగ్‌లో నిబంధనలు & షరతులు మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డర్లు **https://www.baanknet.com** వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. **(సి)** అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,** సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ **(డి) http.www.aryapurambank.com** మరియు వెబ్‌సైట్ https://www.baanknet.com లో అందించిన లింక్‌ను చూడండి. & టోల్ ఫ్రీ నంబర్ : **+ 91 8291220220,** మెయిల్ ఐడి : **support.baanknet@psbaliaince.com.**

తేది : **22.08.2025,** ప్రదేశం : రాజమహేంద్రవరం సం/- అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్